మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

మహిళా క్యాంటిన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

మహిళలు ఆర్థికంగా ఎదగాలి:పేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్,నవంబరు 12 ప్రభాతవార్త : మహిళలు ఆర్థికంగా ఎదగాలని పేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన శబరి మహిళా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల చిన్న పిల్లల ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. క్యాంటిన్‌ను ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యేకు మహిళా సంఘం సభ్యులు పూలబొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రిబ్బన్ కట్‌చేసి మహిళా శక్తి క్యాంటిన్‌లు ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా శక్తి క్యాంటిన్‌ను నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించేందుకు ముందుకు వచ్చిన ఎక్లాస్‌పూర్ గ్రామ శబరి మహిళాసంఘం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. క్యాంటిన్‌ను ప్రారంభించేందుకు ఎంత బ్యాంక్ లోన్ తీసుకున్నారని ఎమ్మెల్యే ఆ సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆ సంఘం సభ్యులు కలిసి తమ వాటా ధనం కింద రూ.1.50 వేలు వేసుకుని, స్త్రీనిధి, బ్యాంకు ద్వారా రూజ 7 లక్షలు రుణం తీసుకుని మొత్తం రూ.8.50 లక్షలతో మహిళా శక్తి క్యాంటిన్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ, మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, డిఆర్‌డిఎ మొగులప్ప, అసిస్టెంట్ డిఆర్‌డిఎ అంజయ్య, మున్సిపల్ కమిషనర్ సునిత, కౌన్సిలర్లు సలీం, మహేష్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష, కోశాధికారి చంద్రకళ, లక్ష్మి, డిఆర్‌డిఎ ఎపిఎంలు, సిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వేణుగోపాల్, గందె చంద్రకాంత్, కోట్ల రవిందర్, కుర్వ మనోజ్, వెంకుగౌడ్, మాజిద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

విద్య ఉపాధి మీద దృష్టి సారించాలి

- కొత్త చెరువులో చేపపిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 12, ప్రభాతవార్త: సమస్యలను పరిష్కరిస్తా అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని కొత్త చెరువు దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, కొత్త చెరువులో చేపలు వదిలారు. అనంతరం మత్స్యకారులకు ఉచితంగా చేపలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలిసికట్టుగా ఉండాలని, అందరూ కలిసి ఒక్క మాట మీద ఉండాలని సూచించారు. కులవృత్తి ఒక్కటే ప్రధానంకాదని, మనబిడ్డలు మంచిగా చదివి, ఉన్నత పదవులను అలంకరించాలని, వారు కూడా పదిమందికి ఆదర్శం కావాలని ఆయన సూచించారు. విద్య, ఉపాధి మీద మీరు దృష్టి సారించాలని చెప్పారు. కొత్తతరాన్ని ప్రోత్సహించాలని, మీరు ఆర్థికంగా బలపడితే మహబూబ్‌నగర్ ఆర్థికంగా బలపడినట్లే అని, మీరు పేదరికం అనుభవిస్తే, మహబూబ్‌నగర్ పేదరికంలో ఉన్నట్లే అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకారులకు సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జి.టి.కృష్ణ, ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, శ్రీనివాస్ యాదవ్, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, రామకృష్ణ, ఫయాస్, మోయిస్, ప్రవీణ్ కుమార్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే యెన్నం

ధాన్యం తూకం చేసిన వెంటనే రైతుకు రసీదు ఇవ్వాలి

మిల్లర్లు ధాన్యం దించుకోకపోతే చర్యలు తప్పవు : మంత్రి జూపల్లి హెచ్చరిక

వీపనగండ్ల నవంబరు 12 ప్రభాతవార్త : మహిళా సంఘాల కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు ఎన్ని క్వింటాలు అనే రసీదును అక్కడనే ఇవ్వాలని తేమ శాతం పేరుతో మిల్లర్లు తూకం చేసిన ధాన్యాన్ని దించుకోకపోతే మిల్లర్లపై కఠినమైన చర్యలు తప్పవు అని మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. మంగళవారం నాడు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వీపనగండ్ల మండలంలోని గోవర్ధనగిరి, వీపనగండ్ల ,సంగినేనిపల్లి ,కల్వరాల్ల ,పుల్గర్ జర్ల ,గ్రామాలలోని ఐకెపి సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తూకం వేస్తున్న మహిళా సంఘాల సభ్యులు ఇబ్బంది పెట్టవద్దని ఆయన వారికి సూచించారు. అయితే తేమశాతం సరిగ్గా ఉండేటట్లు చూసుకోవాలని అంతేగాక రసీదు ఇచ్చిన ప్రకారంగా మిల్లర్లు తీసుకోలోని ఎడల వారిపై చర్యలు తీసుకోవాలని వనపర్తి డిఎం కు, జాయింట్ కలెక్టర్ సూచించారు. అదేవిధంగా వారిని ధాన్యం సంచులలో నింపి తూకం చేసేటప్పుడు 40 కేజీల కన్నా ఎక్కువ ఉండకూడదని అలా ఉంటే మహిళా సంఘాల పై చర్య తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అయితే తూకం చేసేటప్పుడు వరి ధాన్యానికి సన్నరకం 14 తేమ ఉండాలని లావు రకానికి 17 శాతం తేమ ఉండాలని అధికారులు ఆయనకు తెలిపారు. అదేవిధంగా తూకం చేసిన రైతులకు కమిషన్ 100 కేజీల వరి ధాన్యానికి 32 రూపాయలు ఉంటుందని తెలిపారు ఇందులో 10 శాతం జిల్లా మహిళా సమైక్యకు 40 శాతం గ్రామ మహిళా సమైక్యకు 45 శ్రీనిధి లో జమ కావడం జరుగుతుందని జిల్లా డిఆర్డిఏ అధికారి ఉమాదేవి - మిగతా4లో..

వరి ధాన్యం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

వనపర్తి, కొత్తకోటలో కలిపి 31 పరీక్షా కేంద్రాలు : జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి నవంబరు 12 ప్రభాతవార్త: గ్రూప్ 3పరీక్షలను జిల్లాలో అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు డిపార్ట్మెంటల్ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ 3పరీక్షల నిర్వహణకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించి అధికారులకు వారి బాధ్యతలపై అవగాహన కల్పించారు. వనపర్తి జిల్లాలో మొత్తం 8,312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు రాయనున్నారు. వీరికి వనపర్తి, కొత్తకోటలో కలిపి 31 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ మాదిరిగానే గ్రూప్ 3 పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాలని, ఏమాత్రం అలసత్వం ప్రదర్శించిన, నిబంధనలు అతిక్రమించిన చర్యలు కఠినంగా ఉంటాయనీ హెచ్చరించారు. ప్రతి సెంటరుకు ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ను, నియమించడం జరిగిందని, వారు చీఫ్ సూపరింటెండెంట్, రూట్ ఆఫీసర్, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్‌తో సమన్వయం చేసుకుంటూ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ముందుగానే పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు ఉన్నాయా లేవా అని చూసుకొని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోని ఒక్కో రూమ్‌లో విద్యార్థులను ఏ విధంగా కూర్చోబెట్టాలి అనేది ముందుగానే సూక్ష్మ ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. పరీక్ష రోజున డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ తో పాటు ఏ ఒక్క వ్యక్తి మొబైల్ ఫోన్ తో పరీక్షా కేంద్రంలోకి వెళ్ళడానికి వీలు లేదని తెలిపారు. కేవలం చీఫ్ సూపరింటెండెంట్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని అది కూడా ఛాంబర్ దాటి బయటికి తీసుకెళ్ళడానికి వీలు లేదన్నారు. ప్రతి ఇన్విజిలేటర్‌తో పాటు విద్యార్థులు ప్రతి ఒక్కరినీ చెక్ చేసి పంపించాలని ఆదేశించారు. నవంబర్ 17న ఉదయం 10 గంటల నుండి 12.30 వరకు జరిగే పరీక్షకు విద్యార్థులను ఉదయం 8.30 నుండి 9.30 వరకు అనుమతించాలని, 9.30 తర్వాత వచ్చే విద్యార్థులకు అనుమతి లేదన్నారు. అదే మధ్యాహ్నం పరీక్ష 3 నుండి 5.30 వరకు నిర్వహించడం జరుగుతుందనీ వీరికి మధ్యాహ్నం 2.30 తర్వాత అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రానికి వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా తన ఒక గుర్తింపు - మిగతా4లో..

అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్

భరోసాతో బాధితులకు రక్షణ

- మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి
- మహబూబ్‌నగర్ భరోసా సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపి డికె అరుణ, ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 12 ప్రభాతవార్త : భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన న్యాయ సహాయం అందించడం జరుగుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ పట్టణంలో మోనప్పగుట్టలో నూతనంగా నిర్మించిన భరోసా సెంటర్ భవనానికి, మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి. జానకిలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరోసా సెంటర్ల ద్వారా మహిళలకు పూర్తి సంరక్షణ కల్పించే విధంగా సేవలందించడం జరుగుతుందన్నారు. మహిళలు, బాలికలపై జరిగే అత్యాచారాలు, అఘాయిత్యాలు, పోక్సో కేసులను ఈ సెంటర్ ద్వారా బాధితులకు న్యాయం, సహకారం అందించి వారికి భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు ప్రతి ఒక్కరు భరోసా సెంటర్ ద్వారా లభించే సేవలు సదుపాయాలతో పాటు కేసు నమోదు ఇలాంటి విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. బాధిత మహిళలు ధైర్యంగా పోలీస్ స్టేషన్ లేదా భరోసా సెంటర్‌కు ఫిర్యాదు చేస్తే రక్షణతో పాటు న్యాయం కలుగజేస్తుందని అన్నారు. మెగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు రూ.2.10 కోట్లతో నిర్మించడం గొప్ప విషయమని వెల్లడించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బాలల, మహిళల భద్రతకు ప్రభుత్వ అధిక ప్రాధాన్యత నిస్తోందని అన్నారు. పిల్లల, మహిళల రక్షణకు ఈ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ భరోసా సెంటర్ అనేది ముఖ్యంగా మహిళలు, పిల్లలు వివిధ రకాల దాడులలో బాధితులైన వారికి న్యాయపరంగా మానసిక సహాయాన్ని అందించడానికి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవా కేంద్రం, ఈ భరోసా కేంద్రం అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, మహిళా భద్రత విభాగం, హైదరాబాద్ నియంత్రణలో నడుస్తుంది. ఇది బాధితులు ఎదుర్కొంటున్న శారీరక, మానసిక, సామాజిక, చట్టపరమైన సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. భరోసా సెంటర్ ద్వారా బాధితులు ఒకేచోట అనేక రకాల సేవలను పొందవచ్చు. తద్వారా వారికి సత్వర న్యాయం, మద్దతు అందేలా చేస్తుంది. ఇందులో కౌన్సెలర్లు, సైకాలజిస్టులు, న్యాయ సలహాదారులు, వైద్యాధికారులు సహా నిపుణులు, అంకితమైన పోలీసుల బృందం కలిగిన సమగ్రమైన సభ్యులతో పని చేస్తుంది. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, మార్కెట్ కమిటి చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు జగపతిరావు తదితరులు పాల్గొన్నారు.

భరోసా సెంటర్ ప్రారంభోత్సవంలో జి. చిన్నారెడ్డి, ఎంపి డికె అరుణ, ఎమ్మెల్యే యెన్నం

కలెక్టర్ విజయేంద్రబోయికి జ్ఞాపికను అందజేస్తున్న ఎస్పీ జానకి

భరోసా కేంద్రం ద్వారా మహిళలకు రక్షణ

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల,నవంబరు 12 ప్రభాతవార్త: భరోసా సెంటర్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన న్యాయం కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. మంగళవారం గద్వాల పట్టణంలో నూతనంగా నిర్మించిన భరోసా సెంటర్ భవనానికి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భరోసా సెంటర్ల ద్వారా మహిళలకు పూర్తి సంరక్షణ కల్పించే విధంగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలు, బాలికలపై జరిగే అత్యాచారాలు, అఘాయిత్యాలు, ఫోక్సో కేసులను ఈ సెంటర్ ద్వారా బాధితులకు న్యాయం, ఆర్థిక సహకారం, సహకారం అందించి వారికి భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు ప్రతి ఒక్కరు భరోసా సెంటర్ ద్వారా లభించే సేవలు సదుపాయాలతో పాటు కేసు నమోదు ఇలాంటి విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ నిర్మాణానికి మెగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ దాదాపు 2.10 కోట్ల రూపాయలు సొంత డబ్బులు వెచ్చించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. అంతకుముందు జిల్లా ఎస్పీ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలు పిల్లలకు న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. గద్వాలలో 2002లో భరోసా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భరోసా కేంద్రంతో పాటు షీ టీమ్స్ పనిచేస్తుందని బాధిత మహిళలు బాలలకు ఒకే గొడుగు క్రింద పనిచేస్తాయని తెలిపారు. భరోసా కేంద్రాలలో దేశంలోనే తెలంగాణ ముందంజలో ఉందని ఎస్పీ తెలిపారు. ఉమెన్స్ వింగ్ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు వైద్యం సైకాలజీ తదితర వాటిపై పనిచేస్తాయని అన్నారు. నిరాదరణకు గురైన మహిళలు బాలలకు భరోసా కల్పించేందుకు గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాలలో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫోక్సో కేసుల అనంతరం వారి విచారణ కోర్టులో న్యాయం జరిగే వరకు వారి బాగోగులు చూస్తారని తెలిపారు. భరోసా కేంద్రంతో పాటు ఐసిడిఎస్ సచ ఎన్జీవో వారికి బాధ్యత ఉంటుందన్నారు. ఇప్పటి వరకు 195 కేసులు నమోదు కాగా 158 ఫోక్సో కేసులు ఉన్నాయని అన్నింటికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. 197 మంది బాధిత మహిళలకు రూ. 35 లక్షలు ఇప్పించినట్లు తెలిపారు. బాధిత మహిళలకు పిల్లలకు 24/7 సేవలు అందిస్తుందన్నారు. మెగా కంపెనీ అసోసియేట్ జనరల్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ, తెలంగాణలో ఇప్పటి వరకు తమ సంస్థ ద్వారా నాలుగు జిల్లాలలో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కొక్కటి రూ.2.10 కోట్లతో నిర్మించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, అడిషనల్ ఎస్పీ గుణశేఖర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, డి ఎస్పీ సత్యనారాయణ, సిఐ లు టంగుటూరి శ్రీనివాస్, రవిబాబు, టాటా బాబు, రజిత, ఎస్సైలు కళ్యాణ్ కుమార్, శ్రీకాంత్, పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భరోసా కేంద్రంను ప్రారంభిస్తున్న కలెక్టర్ సంతోష్

శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు

రూ.25.54 లక్షల ఆదాయం

చిన్నచింతకుంట,నవంబరు 12 ప్రభాతవార్త : పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురు మూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చిన భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం కానుకల రూపేణా హుండీలో వేసిన నగదును మంగళవారం లెక్కించారు. దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, దేవస్థాన ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సమక్షంలో బ్రహ్మోత్సవాల మొదటి హుండీని లెక్కించగా రూ. 25 లక్షల 54 వేల 895 ఆదాయం రావడం జరిగింది. ఈ హుండీ లెక్కింపులో పాలక మండల సభ్యులు ఎ. భారతి, నెల్లి ప్రభాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శేఖర్, నాగరాజు, కమలాకర్, రాఘవేంద్ర, రాము, గోపాల్, చక్రవర్ధన్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, ఎం. రాములు, ప్రధాన అర్చకులు వెంకటయ్య, ఆలయ అర్చకులు సత్యనారాయణ, అనంత విజయ్, సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

హుండీని లెక్కిస్తున్న దృశ్యం

బొలెరో వాహనం బోల్తా..

35 మందికి గాయాలు.. ఒకరిద్దరి పరిస్థితి విషమం

కనిమెట్ట జాతీయ రహదారిపై ఘటన

కొత్తకోట నవంబరు 12 ప్రభాతవార్త : పూట గడవని కుటుంబాలు, రెక్కడితే కానీ డొక్కా నిండని బతుకులు, ఎక్కడ పని ఉన్న నే నొస్తానంటూ పరుగేత్తే మహిళలు, వారి పనిని చూసి ప్రకృతి కన్నెర్ర చేసింది. ఆడుతూ పడుతు వెళ్తున్న బొలెరో వాహనం ఒక్కసారిగా బోల్తా పడి గాయలపాలయ్యారు. టైర్ పంచర్ అయి బొలెరో వాహనం బోల్తా పడి 35మందికి గాయలైన సంఘట న కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామ సమీపంలోని సాయి అమృత దాబ దగ్గర జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగింది. స్థానికుల, పోలీసుల వివరాల ప్రకారం కొత్తకోట మండలం భూత్కూర్ గ్రామానికి చెందిన ఆంజనేయులు తన బొలెరో వాహనంలో అదే గ్రామానికి చెందిన మహిళా కూలీలను 35 మందిని తీసుకోని అడ్డాకల్ సమీపంలో కూలి పనులకు తీసుకెళ్తున్నాడు. అతి వేగంగాతో పాటు నిబంధనలకు విరుద్దంగా ఓవర్‌లోడ్‌తో కూలీలను తీసుకెళ్తూ కనిమెట్ట గ్రామ సమీపంలోని సాయి అమృత దాబ దగ్గరకు రాగానే బొలెరో వాహనం టైర్ ఒక్కసారిగా పగిలింది. దింతో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. అందులో ఉన్న 35 మందికి గాయాలు అయ్యాయి. అందులో కొందరికి తీవ్ర గాయాలు కాగ వనపర్తి జిల్లా దవాఖానకు తరలించారు. స్వల్ప గాయాలు అయిన వారిని కొత్తకోటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స నిర్వహించారు. తీవ్ర గాయాలు అయిన రేణుకమ్మ, అబ్దుల్లమ్మ, చిట్టెమ్మ, సావిత్రమ్మ, జయమ్మ, సారాంబి, పర్బీన్, నర్సమ్మ లను వనపర్తి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. వీరిలో చిట్టెమ్మ, జయమ్మ, సావిత్రి, అబ్దుల్లమ్మ, రేణుకమ్మలను మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ ఎస్‌వివిఎస్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ కు తరలించారు. ఈ సంఘటన భూత్కూర్ గ్రామంలో పలువురిని కంఠతడి పెట్టించింది.

బాధితులను పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల, నాయకులు

ఈ సంఘటన తెలిసిన వెంటనే కొత్తకోటకు చెందిన కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి సమాచారం అందించారు. ఎమ్మెల్యే వైద్యులతో మాట్లాడి మెరుగైన - మిగతా4లో..

బోల్తా పడిన బొలెరో వాహనం

గాయలైన మహిళా కూలీలు

ఆహార హక్కుకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

- ఆహార భద్రత హక్కును హరిస్తే సహించం
- అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ఫిర్యాదు బాక్సును పెట్టాలి
- జిల్లాలో కలెక్టర్ పనితీరు బాగుంది
- తెలంగాణ ఆహారకమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 12 ప్రభాతవార్త: జాతీయ ఆహార భద్రత చట్టం 2013, ఆమలు పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో, తెలంగాణ ఆహార కమిషన్ సభ్యులు ,ఓరుగంటి ఆనంద్, రంగినేని శారద, బుక్య జ్యోతి మరియు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, సంబంధిత శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌లతో కలిసి తెలంగాణ ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత పౌర సరఫరాలు, ఐసీడీఎస్ వెల్ఫేర్ హాస్టల్స్, మధ్యాహ్న భోజన పథకం, వైద్యశాఖ తదితర శాఖల అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ వసతి గృహ సంరక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో ఆహార భద్రతలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చెర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కమీషన్ సభ్యులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం అమలులో భాగంగా కమీషన్ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ పర్యవేక్షిస్తుందన్నారు. అందులో భాగంగానే మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, వెల్దండ మండలాల్లో కమిషన్ సభ్యులతో కలిసి అంగన్‌వాడీలు, వసతి గృహాలు, నిత్యావసర సరుకుల పంపిణీ వ్యవస్థకు సంబంధించి తనిఖీలు నిర్వహించానన్నారు. జిల్లాలో నిర్వహించిన తనిఖీలు సంతృప్తిని ఇచ్చాయన్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు, పౌరసరఫరాలు, స్త్రీ శిశు సంక్షేమ, విద్యాశాఖ, వెల్ఫేర్ హాస్టల్స్, మధ్యాహ్న భోజనం పథకంపై తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఫోర్టి ఫైడ్ బియ్యంపై జిల్లాలోని వసతి గృహాలలోను, అంగన్‌వాడీ కేంద్రాలలోను అవగాహన ఉండడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. జిల్లాలో మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకుంటున్న కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లాలో పనిచేయడం జిల్లా విద్యా వ్యవస్థకు మంచి శుభపరిణామం అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల వారికి ఆకలి తీర్చే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా కొన్ని చోట్ల సంక్షేమ వసతి గృహాలలో కొన్ని సమస్యలు గుర్తించడం జరిగిందని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. రాబోయే రోజులలో మన రాష్ట్రాన్ని ఆరోగ్యకర సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే కమీషన్ లక్ష్యమని చైర్మన్ పేర్కొన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం అమలును సంబంధిత శాఖల సమన్వయంతో పటిష్టంగా అమలు చేసి జిల్లాను రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా సహకరించాలని కమీషన్ చెర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి అధికారులను కోరారు. జిల్లాలో పర్యటించిన తరుణంలో వివిధ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో రుచికరమైన భోజనాన్ని విద్యార్థులు భోజనం చేయడం గమనించామన్నారు. ఒకటి రెండు చోట్ల విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఆహార విషయంలో మెనూ ప్రకారం లేకపోవడంపై సంబంధిత సంక్షేమ వసతి గృహ సంరక్షకులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, లోపాలను సరిచేసుకుని నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. కల్వకుర్తి, వెల్దండ మధ్యాహ్నం భోజన పథకంలో వంట ఆహార పదార్థలు శ్రేష్టంగా ఉన్నాయన్నారు.

సర్వేకు అందరూ సహకరించాలి

మక్తల్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్

మాట్లాడుతున్న పట్టణ అధ్యక్షుడు రవికుమార్

మక్తల్,నవంబరు 12 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ తమవంతు సహకారం అందించి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మక్తల్ పట్టణ అధ్యక్షుడు ఎ.రవికుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ ముఖ్యనాయకులతో కుల గణన సర్వేపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 వార్డులకు సంబంధించిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లుగా ఏర్పడి అధికారులు, ఎన్యుమరేటర్లు, వార్డు ఆఫీసర్లతో సమన్వయం చేసుకుని ప్రజలకు సహకరిస్తూ కులగణనను వార్డుల వారిగా 100% విజయవంతం చేయాలని అన్నారు. సమావేశంలో నాయకులు గొల్లపల్లి నారాయణ, వల్లంపల్లి లక్ష్మణ్, వాకిటి శ్యాం, కర్రెం అంజప్ప, పెద్దింటి మల్లేష్, రాములు, జుట్ల అంజప్ప, మిస్కిన్ నాగరాజు, శంషుద్దిన్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవికుమార్, బోయ నరసింహ, మెకానిక్ రాము, దండు ఆనంద్, కురుమయ్య, ఎయిర్‌టెల్ రాము, మొగులప్ప, ఉస్సాముద్దిన్, ఆనంపల్లి రమేష్, నయుం, నీలగౌడ్, మహ్మద్ రఫి, మహేష్ పాల్గొన్నారు.

సిపిఎం నూతన జిల్లా కమిటీ ఎన్నిక

వీపనగండ్ల నవంబరు 12 ప్రభాతవార్త : సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా నూతన కార్యదర్శిగా పుట్ట ఆంజనేయులు 19 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని పుట్ట ఆంజనేయులు తెలిపారు. మంగళవారం నాడు వీపనగండ్ల సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నూతన కమిటీని పార్టీ ఎన్నుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలు వాటి ఫలితాలు ప్రజా సమస్యల పరిష్కారాలు వీటిపైన చర్చించడం మహాసభలో జరిగిందని వారు తెలిపారు. ఈ మహాసభకు మొత్తం 250 మంది ప్రతినిధులుగా వనపర్తి జిల్లా నుండి హాజరు కావడం జరిగిందని వారి సమక్షంలోనే ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. నూతన కమిటీ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఎన్నుకోగా కార్యదర్శి వర్గం సభ్యులుగా, ఎండి జబ్బార్, డి బాల్ రెడ్డి,జి ఎస్ గోపి ,ఏ లక్ష్మి ,మండ్ల రాజు , ఎన్నిక కాగా జిల్లా కమిటీ సభ్యులుగా ఎం కృష్ణయ్య ,మేకల ఆంజనేయులు, మహబూబ్ పాషా ,బాల్య నాయక్ ,జి వెంకటయ్య, ఎస్ రాజు, బి వెంకటేష్ ,ఆర్ఎన్ రమేషు, పరమేశ్వర చారి , ఆది ,ఆర్ వెంకట్రాములు ,ఎన్నిక కావడం జరిగిందని ఆయన తెలిపారు.

స్మార్ట్ డాక్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

అమరచింత నవంబరు 12 ప్రభాతవార్త : అమరచింత మున్సిపల్ కేంద్రంలోని మంగళవారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో స్మార్ట్ డాక్స్ బిజినెస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేదల కోసం స్మార్ట్ డాక్స్ బిజినెస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఆమె అన్నారు. అలాగే ఈ శిబిరాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ శిబిరంలో ఆర్థోపెడిక్ దంత వైద్య జనరల్ సర్జన్ కంటి వైద్య పరీక్షలకు 86 మంది హాజరయ్యారు. ఉచిత వైద్య శిబిరానికి వనపర్తి ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సంక్రిత్, వంశీ ,కిరణ్ ,అనిల్ ,ఉపేందర్ ,సంక్రిత్, కల్పన ,సునీల్, డాక్టర్ నిస్సార్ హాజరయ్యారు. అలాగే కార్యక్రమంలో స్మార్ట్ డాక్స్ బిజినెస్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ హ్యూమన్ రిసార్స్ శృతి, ఆనంద్, హెచ్ఆర్ తిరుమల, హరీష్ ,ఐటి అడ్మినిస్ట్రేషన్ కృష్ణ, ఆఫీస్ స్పెషలిస్ట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

పోలీసు సిబ్బందికి కిట్ ఆర్టికల్ పంపిణీ

పోలీసుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత : జిల్లా ఎస్పీ

వనపర్తి ప్రతినిధి నవంబరు 12 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మంగళవారం జిల్లా రావుల గిరిధర్ జిల్లా సిబ్బందికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కిట్ ఆర్టికల్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు చలి, వానా, ఎండా కాలాల్లో విధులు నిర్వహించే పరిస్థితులు ఉంటాయన్నారు. పోలీసులకు ఏ ఆటంకాలు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా తమపై ఉంటుందని, అందుకు శీతాకాలంను దృష్టిలో ఉంచుకొని వులెన్ జాకెట్ ,వులెన్ బ్లాంకెట్స్ ,ముస్కిటోనెట్, టి షర్ట్స్ లను సిబ్బందికి పంపిణీ చేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే పోలీసు సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యతనిస్తామని, ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు, సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం, సాయుధల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, వనపర్తి సీఐ కృష్ణ,కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్ , స్టోర్ ఇంచార్జ్ సుదర్శన్ సిబ్బంది పాల్గొన్నారు.

కిట్ ఆర్టికల్ ను సిబ్బందికి పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ

జూనియర్ ఎన్టీఆర్ కోసం పాదయాత్ర

పెబ్బేర్ నవంబరు 12 ప్రభాతవార్త : పెబ్బేర్ పట్టణంలో మంగళవారం రోజు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎంతో ఇష్టంగా అభిమానించే హీరో జూనియర్ తారక రామారావు ఆయన కోసం ఆయనతో ఫోటో దిగాల ని అభిమానంతో కుప్పం నుంచి హైద రాబాద్‌కు దాదాపు 600 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం రోజు పెబ్బేరు కు చేరుకొని వచ్చిన అభిమానులు ఎం లక్ష్మిపతి, కే శివరాజు కు పెబ్బేరు మం డల ఎన్టీఆర్ ఫ్యాన్స్ తరపున ఘన స్వాగతం పలికారు. వారి పాదయాత్ర విజయవంతం కావాలని జూనియర్ ఎన్టీఆర్ ను కలిసి ఫోటో దిగి వారి కష్టసుఖాలను తెలుసుకోవాలని పెబ్బేరు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ మండల అధ్యక్షులు బలపాల సుధాకర్, ఫాన్స్ పూజారి రమేష్, పెద్ది మహేష్, రాజు ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర చేస్తున్న అభిమానులు

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్

పెబ్బేరు నవంబరు 12 ప్రభాతవార్త: తెలంగాణ వ్యాప్తంగా రైతులు పండించిన వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవల్లో భాగంగా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన పెబ్బేరు సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ కోదండరాం రెడ్డి,వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,డైరెక్టర్ మోతె రాములు,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, రైతు కమిటీ మండల అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు,మండలం సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి, శివసాయి,లక్ష్మన్,రాము మండల యువజన కాంగ్రెస్ నాయకులు ,శివకుమార్ రాజేష్, జగదీష్, రాములు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్

సైబర్ క్రైం కేసులను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యం

- వర్టికల్స్ పనితీరు మెరుగుపరిచి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి
- రిసెప్షన్, స్టేషన్ రైటర్లు,కోర్టు కానిస్టేబుల్, కానిస్టేబుళ్ళ వర్టికల్ సిబ్బందితో సమీక్ష : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

పోలీసులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా ఎస్పీ

వనపర్తి ప్రతినిధి నవంబరు 12 ప్రభాతవార్త : రోజు రోజుకు పెరిగి పోతున్న సైబర్ క్రైం కేసులను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో స్టేషన్ రైటర్లు, రిస్పెషన్,కోర్టుకానిస్టేబుళ్లు, సిసిటిఎన్ఎస్ అపరేటర్లతో ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించి అహగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, వారు ఇచ్చే ఫిర్యాదుపై సత్వర న్యాయం అందేవిధంగా విధులు నిర్వర్తించాలని ఆయన అన్నారు.నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా సైబర్ క్రైం బాధితులు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా ఫిర్యాదు చేయవచ్చని, దీనిపై అవగాహన లేని వారు టోల్ ఫ్రీ నెంబర్ 155 260 నెంబర్ కు ఫోన్ చేసి బాధితులు వివరాలు వెల్లడిస్తే నేరుగా పోర్టల్ లో వారు నమోదు చేస్తారని తెలిపారు. దీని ద్వారా ఫిర్యాదు నమోదు ఆయిన వెంటనే సంబందిత పోలీస్ స్టేషన్ ద్వారా బ్యాంకుకు సమాచారం ఇవ్వడం తో సైబర్ క్రైమ్ కు సంబందించిన నగదు బదిలీలను నిలిపి వేయడం ద్వారా బాధితులు నష్టపోకుండా నివారించే అవకాశం ఉందని ఆయన వివంచారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్స్ ద్వారా పెద్ద మొత్తంలో కేసుల నమోదుతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. ఓటిపిల పేరుతో, ఓఎల్ఎక్స్, ఫేస్ బుక్ నకిలీ ఐడిల రూపంలో మొబైల్ ఫోన్లకు మెసేజ్ లు పంపి ఆ లింక్ క్లిక్ చేయడం, క్యూఆర్ కోడ్ స్కానింగ్, మల్టీ లెవల్ మార్కెటింగ్స్, ఉద్యోగాల కల్పన పేరుతో జరుగుతున్న మోసాల లాంటి అనేక రకాల సైబర్ నేరాలు జరుగుతున్న క్రమంలో బాధితుల బ్యాంకు ఖాతాలు ఖాళీ కాకుండా నివారించే అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజు తమకు కేటాయించిన గ్రామాలకు వెళ్లి ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలు తెలుసుకుని పై అధికారులకు తెలుపుతూ ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని కానిస్టేబుల్స్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం, వనపర్తి సీఐ కృష్ణ,కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, డిసిఆర్బి ఎస్సై రవి ప్రకాష్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తిని పెంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలి

పోటీలను ప్రారంభించిన జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ, కమాండెంట్ సాంబయ్య

క్రీడాకారులతో యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ

ఇటిక్యాల,నవంబరు 12 ప్రభాతవార్త:గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ఏర్పాటు చేసి ఆసక్తి గల యువత క్రీడలను ఆడి గెలిచి గ్రామానికి ప్రాంతానికి పేరు తీసుకురావాలని క్రీడలలో గెలుపోటములు సహజమేనని జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ యువతకు వివరించారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంటు, టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ల క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా 10వ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ హాజరయ్యారు.వారికి స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు జోగుల రవి, వెంకటేష్‌యాదవ్, రాజ్‌కుమార్ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞ మాట్లాడుతూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన శివసేనరెడ్డి ప్రభుత్వంలో స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్‌గా పని చేస్తున్నారని ఆయన సహకారంతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడలకు ఎంపికయ్యే యువతకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. యువతకే కాకుండా మహిళా యువతకు కూడా ప్రోత్సాహం కల్పించి వాలీబాల్, టెన్నిస్ క్రీడలను ఏర్పాటు చేయాలని జోగులాంబ ఆలయ ధర్మకర్త సభ్యురాలు జోగుల సరస్వతికి సూచించారు. తమ కుటుంబ పరంగా యువతకు సహాయ సహకారాలు అందించేందుకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. క్రీడలలో ప్రతి ఆటగాడు తన ప్రతిభను కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని చాటేందుకు యువతకు వ్యాయామం అవసరమని యువత మత్తుకు బానిస కాకుండా ఆరోగ్యవంతమైన జీవితం అలవర్చుకోవాలని అలాగే క్రీడలను అలవాటు చేసుకోవడం వలన క్రీడా స్ఫూర్తిని కలిగి ఉంటారని వివరించారు. అంతకు ముందు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. క్రీడలలో గెలుపొందిన మొదటి బహుమతి రూ. 80 వేలు దాత అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ ఉద్యోగుల రవి, రెండవ బహుమతి రూ. 40 వేలు దాత జోగులాంబ ఆలయ ధర్మకర్త సభ్యురాలు జోగుల సరస్వతి ముందుకొచ్చారు. కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డు ఛైర్మన్ దొడ్డప్ప, వైస్ ఛైర్మన్ కుమార్, అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, జోగులాంబ ఆలయ ధర్మకర్త, సభ్యులు జోగుల సరస్వతి, నాగశిరోమణి, అడ్డాకుల రాము, జగన్మోహన్ నాయుడు, గోపాల్, కృష్ణకాంత్, సబ్ ఇన్స్పెక్టర్ రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.400ల కోట్లతో రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం

డిసిసిబి ముఖ్య కార్యన్విహణాధికారి పురుషోత్తంరావు

సింగిల్‌విండో కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా సీఈఓ పురుషోత్తంరావు

ఉప్పునుంతల,నవంబరు 12 ప్రభాతవార్త : జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సింగిల్ విండో) లో ద్వారా రూ.400ల కోట్లతో రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు డిసిసిబి ముఖ్య కార్య నిర్వహణాధికారి పురుషోత్తంరావు తెలిపారు. మంగళవారం స్థానిక సింగిల్ విండో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో పని చేస్తున్న సింగిల్‌విండో ద్వారా అన్ని రకాల రుణాలు అందించేందుకు దాదాపు రూ. 400 కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళిక తయారు చేశామని, ప్రస్తుతం రూ. 100 కోట్లు మాత్రమే వివిధ రుణాల క్రింద లబ్దిదారులకు అందజేయడం జరిగిందని వివరించారు. ఉమ్మడి జిల్లాలోని అచ్చంపేట డిసిసిబి బ్రాంచ్ నుంచి రూ. 160 కోట్లను రుణాలుగా అందజేయడం జరిగిందని వివరించారు. ప్రాథమిక సహకార సంఘాలు జిల్లాలో ఉప్పునుంతల, కొండనాగుల బ్రాంచ్‌లు చాలా మంచిగా పని చేస్తున్నాయని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 78 సహకార సంఘాలు పని చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నెల చివరి వరకు ఖాతాదారులకు మరింత సౌకర్యాలను కల్పించేందుకు ఫోన్ పే, గూగుల్ పే సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతో రైతులకు ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. ఈ సందర్శనలో జిల్లా సీఈఓ పురుషోత్తం రావుతో పాటు స్థానిక డిసిసిబి అచ్చంపేట బ్రాంచ్ మేనేజర్ రవికుమార్, సహాయ కార్యదర్శి మోహన్, స్థానిక సీఈఓ కొత్త రవిందర్‌రావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

సింగోటం గోపాల్దిన్నె లింకు కెనాల్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి రూ.35 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

పాత్రికేయుల సమావేశంలో

మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

వీపనగండ్ల నవంబరు 12 ప్రభాతవార్త :2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 35 లక్షల రూపాయలు లబ్ధిదారులకు నష్టపరిహారం కింద ఇవ్వాలని వనపర్తి జిల్లా మూడవ సిపిఎం మహాసభలో తీర్మానం చేసినట్లు సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండి జబ్బారు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నాడు వీపనగండ్ల మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా మహాసభల తీర్మానాలను నూతన కమిటీని జర్నలిస్టుల సమావేశంలో తెలిపారు. ఆ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ప్రధానంగా కొండ పోచమ్మ రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు 35 లక్షల ప్రభుత్వం నష్టపరిహారం అందించారని అదే విధంగా ఇక్కడ భూములు కోల్పోతున్న రైతులకు ఆ రకంగా నష్టపరిహారం ఎందుకు ఇవ్వరని వారు అన్నారు. ప్రభుత్వం ఒక ప్రాంతానికి ఒకరకంగా ఇంకో ప్రాంతానికి ఒక రకంగా వ్యత్యాసాలు చూపుతూ భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం అందించడం లేదని వారు అన్నారు. అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీలలో ఒకటి అయినా వరి కి మద్దతు ధర 500 బోనస్ ఇస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చాక సన్న రకం వడ్లకే 500 రూపాయలు బోనస్ ఇస్తామని అన్నారు వరి కి ఈ రకంగా రెండు రకాల వ్యత్యాసం ఎందుకని వారు అంటూ వరి మొత్తానికి ఒకే రకంగా బోనస్ లావు సన్న అనే తారతమ్యం లేకుండా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సామాజిక వ్యత్యాసాలు లేకుండా జస్టిస్ పున్నయ్య కమిటీ ఇచ్చిన రిపోర్టు ప్రకారంగా వాటిని అమలు జరపాలని వారు తెలిపారు. అదే విధంగా ప్రతి మండల కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని వారు సూచించారు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పేదలకు మంజూరు చేయాలని జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ దావకాలను ప్రారంభించాలని ప్రభుత్వ కాలంలో స్కానింగ్ డాక్టర్ నియమించి మరియు పిహెచ్‌సి లను ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .ఈ రకంగా మహాసభలో 19 రకాల తీర్మానాలు ప్రవేశపెట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమావేశంలో కార్యదర్శి వర్గ సభ్యులు దొడ్ల బాల్ రెడ్డి ,జిఎస్ గోపి ,మండ్ల రాజు, మండల కృష్ణయ్య ,జిల్లా కమిటీ సభ్యుడు ఆది, ఆశన్న ,సిహెచ్ వెంకటయ్య ,భక్తుల రాముడు, ఎం వెంకటేశ్వర్ల గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాన్ని కాపాడిన శ్రీకాంత్‌యాదవ్

- కొత్తకోట వాసికి 56వ సారి రక్తదానం.. - శ్రీకాంత్‌యాదవ్‌కు అభినందనల వెల్లువ

రక్తాన్ని దానం చేస్తున్న శ్రీకాంత్‌యాదవ్

దేవరకద్ర,నవంబరు 12 ప్రభాతవార్త: దేవరకద్రకు చెందిన మాజీ యంపీపీ రమాదేవి భర్త,బీఆర్ఎస్ పార్టీ దేవరకద్ర మండల మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ సోమవారం రాత్రి రక్తదానం చేసి ఓ ప్రాణాన్ని కాపాడారు.శ్రీకాంత్‌యాదవ్ అరుదైన బి-నెగెటివ్ రక్తం కల్గి ఉన్నారు.ఈ రక్తం కల్గి ఉండటం చాలా అరుదు.అయితే కొత్తకోటకు చెందిన కృష్ణయ్యకు హైద్రాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ చేయాల్సి వచ్చింది.అయితే కృష్ణయ్యకు వెంటనే రక్తం కావల్సి వచ్చింది.కృష్ణయ్య బి-నెగెటివ్ రక్తం కల్గి ఉండటంతో ఆ రక్తం దొరకడం చాలా కష్టతరంగా మారింది.ఈ విషయాన్ని కృష్ణయ్య కుటుంబసభ్యులు మహబూబ్‌నగర్ జిల్లా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నటరాజ్‌కు సమాచారం అందించారు.అయితే ఈ రక్తం శ్రీకాంత్‌యాదవ్ కల్గి ఉండటంతో ఆ విషయాన్ని శ్రీకాంత్‌యాదవ్‌కు నటరాజ్ సమాచారం అందించి వెంటనే హైద్రాబాద్‌కు వెళ్ళి రక్తాన్ని ఇవ్వాలని కోరారు.ఈ విషయం తెలుసుకొన్న శ్రీకాంత్‌యాదవ్ వెంటనే హైద్రాబాద్‌కు వెళ్ళి కృష్ణయ్యకు తన రక్తాన్న దానం చేశారు.ప్రస్తుత ం కృష్ణయ్య కోలుకొంటున్నారు.

-56వ సారి శ్రీకాంత్‌యాదవ్ రక్తదానం..

దేవరకద్రకు చెందిన కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ ఈ విదంగా చాలా అరుదైన తన రక్తాన్ని దాన ం చేయడం ఇది 56వ సారి.గతంలో చాలామందికి శ్రీకాంత్‌యాదవ్ తన రక్తాన్ని దానం చేసి వారి ప్రాణాలను కాపాడారు.శ్రీకాంత్‌యాదవ్ చేస్తున్న రక్తదానాన్ని గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి,అల వెంకటేశ్వర్‌రెడ్డిల సమక్షంలో రక్తదాతల దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్‌లోని గాంధీ అసుపత్రిలో అవార్డును కూడ అందుకొన్నారు.ఎవరికైన తన రక్తం అవసరమని తెలిసిన వెంటనే రాత్రి.పగలు అనకుండ తన సొంత ఖర్చులతో అక్కడికి వెళ్ళి వారికి శ్రీకాంత్‌యాదవ్ తన రక్తాన్ని దానం చేస్తారు.దీంతో ఆయన చేస్తున్న ఈ పనికి శ్రీకాంత్‌యాదవ్ ప్రజల అభినందనలు అందుకొంటున్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ ఈ విదంగా ఆ దేవుడు తనకు అరుదైన రక్తాన్ని ఇవ్వడం ఓ భాగ్యంగా భావిస్తున్నానన్నారు.ఒకరికి తన రక్తాన్ని దానం చేస్తున్నానంటే చాలా అదృష్టంగా బావిస్తున్నానన్నారు.ఇది ఒక రకంగా నాకు దేవుడిచ్చిన వరమని అన్నారు.నా రక్తం ఎవరికైన అవసరం అయితే అప్పుడు ఇవ్వడానికి తాను ఎల్లపుడు సిద్ధంగా ఉంటాయన్నారు.

జగన్మోహన్ కుటుంబానికి ఆర్థికసాయం

కోయిలకొండ,నవంబరు 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన జగన్మోహన్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం జగన్మోహన్ పెద్ద కర్మకు హాజరైన స్నేహితులు కుటుంబ సభ్యులకు రూ. 42 వేల ఆర్థికసాయం అందించారు. జగన్మోహన్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి భవిష్యత్తులో ఏ అవసరం ఉన్న ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు వారు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1951 ధర పలికిన హంస

దేవరకద్ర,నవంబరు 12 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు మంగళవారం రైతులు 45 కింటాళ్ళ హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.1951 ధర పలికింది.

మున్సిపల్ కేంద్రంలో అభివృద్ధి పనుల పరిశీలన

ఆత్మకూరు నవంబరు 12 ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పలు వార్డులలో జరుగు తున్న వివిధ అభివృద్ధి పనులను ఆత్మ కూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మంగళవారం రోజు సందర్శించి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను అధికారులు మున్సిపల్ సిబ్బంది వేగవంతంగా పూర్తి చేయాలని ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులను ప్రజలు వినియోగించుకొని సద్వినియోగపర్చుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పట్టణంలోని జాతర మైదాన ప్రాంగణాన్ని అభివృద్ధి చేసి క్రీడాకారులకు అంకితం ఇవ్వడమే కాకుండా క్రీడాకారు లను ప్రోత్సహించేందుకు మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లుగా ఆమె వివరించారు. మున్సిపల్ కార్యాలయ పరిసర ప్రాంతాలలో ప్రత్యేకంగా పార్కులను ఏర్పాటు చేసి కార్యాలయాలకు వచ్చి తరలివెళ్లే ప్రజల కొరకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుందామని ఆమె వివరించారు. అంతేకాకుండా పట్టణంలోని రెండు ఆరు 10 వ వార్డులలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు పాలకవర్గం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆమె తెలిపారు. మున్సిపల్ చైర్మన్ వెంబడి ఆత్మకూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రాజాపూర్,నవంబరు 12 ప్రభాతవార్త: ఇటీవల నిర్వహించిన జోనల్ స్థాయిలో తిరుమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారని ఉపాధ్యాయులు తెలిపారు. 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న జె. ధనుష్ అంతేలేటిక్స్ విభాగంలో 400 మీటర్ రన్నింగ్స్‌లో పాల్గొని ఎంపిక కావడం జరిగిందన్నారు. ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నాడని వివరించారు. కోయిల్‌కొండలో నిర్వహించిన జోనల్ స్థాయి యూ/14 ఖోఖో విభాగంలో జె. రాజేష్ 7వ తరగతి చదువుతున్న విద్యార్థి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనం దుకు రాజాపూర్ మండల విద్యాధికారి అనిషెటి సుధాకర్, పాఠశాల ఇంఛార్జి హెచ్ఎం కేశలు, ఫిజికల్ డైరెక్టర్ రాములు, సీనియర్ ఉపాధ్యాయులు పాల్, ఉపాధ్యాయులు తిరుమలాపూర్ గ్రామ పెద్దలు, విద్యార్థులను అభినందించారు.

సత్యేశ్వర ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

రాజాపూర్,నవంబరు 12 ప్రభాతవార్త: సమాజం కోసం తనవంతు సహాయ సహకారాలు చేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే కట్ట సంతోష్‌కుమార్ ఎంతో ఆదర్శనీయమని బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షుడు బంగారి వెంకటేష్ పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కట్ట సంతోష్‌కుమార్ జన్మదినం సందర్భంగా జడ్చర్ల సత్యేశ్వర ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం తన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ విజయ్‌కుమార్, జడ్చర్ల యూత్‌వింగ్ ప్రధాన కార్యదర్శి బుర్ర పురుషోత్తం, అనిల్‌కుమార్, శివ, అక్రమ్, యూసఫ్, నియోజకవర్గం యూత్‌వింగ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగారి వెంకటేష్ మాట్లాడుతూ సమాజ సేవకులు వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ సహాయం తప్ప ప్రతిఫలం ఆశించని గొప్ప మనసు కట్ట సంతోష్‌కుమార్‌ది అని కొనియాడారు. కట్ట సంతోష్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

నల్లబ్యాడ్జీలతో కలెక్టర్ కార్యాలయంలో నిరసన

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న దృశ్యం

నారాయణపేట టౌన్,నవంబరు 12 ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచెర్ల గ్రామంలో నిన్న నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నిరసన తెలిపిన వారిలో టిజిఓ రాష్ట్ర నేత రామకృష్ణగౌడ్, ఆర్డీఓ రామచందర్‌నాయక్, డిపిఆర్ఓ రషీద్, తహసిల్దార్ బక్కశ్రీను, పిఆర్‌టియు లీడర్ జనార్ధన్‌రెడ్డి, టిఎన్‌జిఓ నేతలు తహసిల్దార్‌లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి స్వర్గీయ నర్సప్ప వర్ధంతి

భూత్పూర్,నవంబరు 12,ప్రభాతవార్త: కరడు కట్టిన కాంగ్రెస్‌వాది,మృధు స్వభావి,మాజీ మంత్రి, భూత్పూర్ మున్సిపాలిటి అమిస్తా పూర్ చెందిన ఎన్ నర్సప్ప 26వ వర్ధంతిని మండల, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పలు పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు,నర్సప్ప అభిమానులు పాల్గొని అమిస్తాపూర్‌లోని నర్సప్ప విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,మొహ్మద్ సాధిక్,రామకృష్ణ, సత్తూర్‌అశోక్‌గౌడ్, ఫనయొద్దిన్, కాంగ్రెస్ సీనియర్ శేర్పల్లి నాయకులు నాగిరెడ్డి, సంజీవరెడ్డి,రాష్ట్ర నాయకుడు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, విజయ్‌కుమార్,నర్సింహ్మ రెడ్డి,జహంగీర్,మొయినొద్దిన్,బీజేపీనుంచి కెండ్యాల శ్రీనివాసులు(ఐడింధ్ల శ్రీను) నాయకులు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరై స్వర్గీయ నర్సప్పకు ఘనంగా నివాళులర్పించారు.నర్సప్ప సేవల్ని పలువురు కొనియాడారు.

బిజెపి కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, నవంబరు 12 ప్రభాతవార్త: కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులతో బిజెపి సభ్యత్వాన్ని నమోదు చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మేటి వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులకు మద్దతు ధరలతో పాటు రైతు భరోసా దేశవ్యాప్తంగా సమయానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ పంట పెట్టుబడులకు సహాయం అందించడం జరుగుతుందన్నారు. సబ్సిడీలకు ఎరువులు విత్తనాలను రైతులకు అందించడంలో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ముందు వరుసలో ఉందన్నారు. నరేంద్ర మోడీ గారి పాలన వచ్చి రైతులు స్వచ్ఛందంగా బిజెపిలో సభ్యత్వాన్ని స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ యేన్నంశేఖర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్,బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ,నాయకులు నరెడ్ల శేఖర్ రెడ్డి , జూలూరి బాలస్వామి, జంగయ్య యాదవ్,యాదగిరి, శ్రీనివాస్ చారి,తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ, టీఎన్జీవోస్, టీజీఓవోస్ ఉద్యోగుల నిరసన

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 12 ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో కలెక్టర్ సహా తహశీల్దార్ ఇతర అధికారులపై దాడిని ఖండిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో రెవెన్యూ, టీఎన్జీవోస్ ఉద్యోగులు, అధికారులు మంగళవారం నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంతకాలతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా వివిధఉద్యోగ సంఘాల సభ్యులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కలెక్టర్, తహశీల్దార్, ఇతర ఉద్యోగులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో భాగంగా గ్రామానికి వెళ్లిన అధికారులపై క్రిమినల్స్ తరహాలో మూకుమ్మడిగా దాడి చేయడం శోచనీయమని ఆక్షేపించారు. ఈ దాడికి పాల్పడిన వాళ్లందరిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులందరు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవడం ద్వారా తమ నిరసనను కొనసాగించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో రెవెన్యూ ఉద్యోగులపైన దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆందోళన వెలిబుచ్చారు.దాడులను అరికడుతూ రెవెన్యూ ఉద్యోగులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరసన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, అందరూ ఆర్డీవోలు, తహసిల్దార్లు టీజీవో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి ఖాజా మైనుద్దీన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న కిష్టన్న, టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ భావల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

గద్వాల నవంబరు 12 ప్రభాతవార్త: వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఇటిక్యాల మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రానున్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ స్వయంగా తేమ శాతాన్ని డిజిటల్ తేమ మీటర్ ద్వారా టెస్ట్ చేశారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతోపాటు, తాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ. 2320/- తొ పాటు రూ. 500 బోనస్ మొత్తం కలిపి రూ. 2,820/- ఇవ్వనున్న వివరాలు తెలిపే విధంగా చార్ట్‌ను రూపొందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లినర్,గన్ని బ్యాగులు,టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, అడిషనల్ డిఆర్డివో నర్సింహులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

■ డిసిసి జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిసిసి జిల్లా కార్యదర్శి

అమరచింత నవంబరు 12 ప్రభాతవార్త: రైతులు పండించిన ప్రతి గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ అన్నారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని లక్ష్యంతో ప్రభుత్వం మద్దతు ధర 2300 తో పాటు 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని ప్రతి రైతు ప్రభుత్వ ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాలలో విక్రయించాలని ఆయన రైతులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ఇప్పటికే రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు వరి ధాన్యం విక్రయించిన వెంటనే అధికారులు రసీదులు ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన 48 గంటలలో రైతుల ఖాతల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని రైతులు ఎలాంటి అపోహాలు చెందకుండా ఉండాలని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవిందు ఆర్ఐ గోపాల్ ,ఏఈఓ శివ ,సింగల్ విండో డైరెక్టర్ చిన్న వెంకటరెడ్డి,మాస్ అన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు పోసిరి విష్ణు, మాజీ ఎంపిటిసి తిరుమలేష్ ,మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏకే వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు తౌఫిక్,బుచ్చిరెడ్డి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి కొనసాగించాలి

● గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి : జిల్లా విద్యాశాఖ అధికారి మహ్మద్ అబ్దుల్ గని

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి మహ్మద్ అబ్దుల్ గని

నారాయణపేట టౌన్,నవంబరు12 ప్రభాతవార్త: విద్యార్థులు గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని జిల్లా విద్యాశాఖ అధికారి మహ్మద్ అబ్దుల్ గని అన్నారు. మంగళవారం జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ఉన్నత పాఠశాలలో జాజాపూర్ గ్రామంలో 68 ఎస్‌జిఎఫ్ అండర్ 14 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారి మహ్మద్ అబ్దుల్ గని హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు గ్రామీణ స్థాయి నుండి ఆటలలో ఆసక్తి పెంచుకుని క్రీడా రంగంలో జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.జాతీయ స్థాయిలో రాణించి నారాయణపేట జిల్లాకు మంచి పేరు తేవాల న్నారు.జాజాపూర్ స్పెషల్ ఆఫీసర్స్ ధర్మరాజు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమే ఓటమి చెందిన నిరాశ చెందకుండా పట్టుదలతో ఆటలలో మంచిగా ఆటలాడి గెలుపొందాలని తెలియజేశారు.కార్యక్రమంలోమాజీ రైతు సమన్వయసమితి అధ్యక్షుడు సుగంధ కోట్ల, జగన్మోహన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులుభారతి,డిఎస్ఓ హెచ్.భానుప్రకాష్, అమ్మఆదర్శ కమిటి ఛైర్మన్ మణెమ్మ, డివైఎస్ఓ వెంకటేష్, ఎస్‌జిఎఫ్ సెక్రెటరీనర్సింలు, సాయినాథ్, ఎస్ఎపిడి రత్నయ్య, రమణ,అనంతసేన, రాజశేఖర్, ఆంజనేయు లు,రమేష్, పారిజాత, కృష్ణవేణి ఇతర పిడిలు పాల్గొన్నారు.

చట్టబద్ధమైన దత్తతపై అవగాహన

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డిడబ్ల్యుఓ లక్ష్మమ్మ

వనపర్తి టౌన్ నవంబరు 12 ప్రభాతవార్త: వనపర్తి ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో మంగళవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తత గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి లక్ష్మమ్మ మాట్లాడుతూ..సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ దేశంలో చట్టపరమైన దత్తతలను ప్రోత్సహించడానికి నవంబర్ నెలను జాతీయ దత్తత అవగాహన నెలగా పరిగణించారని తెలిపారు. ప్రభుత్వం తరపున అనాథ పిల్లలు,వదిలి వేయబడిన పిల్లలు,పడి వేయబడిన పిల్లలు, సరండర్ చేసిన పిల్లలను బాలల సంక్షేమ సమితి ద్వారా లీగల్లి ఫ్రీ ఫర్ అడాప్షన్ గా గుర్తించి, కారా ద్వారా, దత్తత కి ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఎవరైనా పిల్లలు లేని తల్లితండ్రులు పిల్లలు కావాలనుకుంటే కూడా కారా వెబ్సైట్ ద్వారా పిల్లల కోసం చేసుకోవచ్చని తెలిపారు. 0-2 సం.ల పిల్లల కోసం దంపతుల ఉమ్మడి వయసు 85 సం.లు, ఒక్కరికి ఐతే 40 సం.ల వయసు ఉండాలని, 24 వున్న పిల్లల కోసం దంపతుల ఉమ్మడి వయసు 90 సం.లు, ఒక్కరికి ఐతే 45 సం.ల వయసు ఉండాలని, 48సం.ల పిల్లల కోసం దంపతుల ఉమ్మడి వయసు 100సం.లు, ఒక్కరికి ఐతే 50 సం.ల వయసు, 818 సం.ల పిల్లల కోసం దంపతుల ఉమ్మడి వయసు 110 సం.లు, ఒక్కరికి ఐతే 55 సం.ల వయసు ఉండాలని తెలిపారు. ఎక్కడైనా పిల్లలను అమ్మిన, కొనిన, అక్రమంగా దత్తత తీసుకోవడం నేరమని, అక్రమ దత్తత కి 3సం.ల జైలు శిక్ష, ఒక లక్ష రూపాయల జరిమానా లేదా రెండూ కలిపి విడించడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ విష్ణు, డీసీపీఓ రాంబాబు, ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేందర్, కాలేజీ ప్రిన్సిపాల్ ఇందిరా ఝాన్సి ,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై నాగరాజు

లింగాల,నవంబరు 12 ప్రభాతవార్త: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబట్‌పల్లి గ్రామంలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు.మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,ఇందుకు కారణమైన గంజాయి రూపుమాపాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఇందుకు కారణమైన గంజాయి రూపామాపాలన్నారు.మత్తు పదార్థాలకు బానిసలై యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడే వారి సమాచారాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా చిన్న వయస్సులో వివాహాలు చేసుకోరాదని సూచించారు. కార్యక్రమంలో పోలీసు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు వడ్డిలేని రుణాలు ఇవ్వాలి

వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్,నవంబరు 12 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని, డ్వాక్రా మహిళలకు వడ్డిలేని రుణాలు ఇవ్వాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా నాయకురాలు సమ్రీన్ డిమాండ్ చేశారు. దామరగిద్ద తహసిల్దార్ కార్యాలయం ముందు ఐద్వా ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యలు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పావలావడ్డి రుణాలు ఇచ్చి తీరా రూపాయి పావలావడ్డి వసూలు చేశారు. దామరగిద్ద మండలానికి రూ.6కోట్ల వడ్డి డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు రూ. 2500లు, చేయూత పెన్షన్ రూ. 4 వేలు ఇవ్వాలని, అర్హులైన వారికి ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసిల్దార్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు మండలకార్యదర్శి జోషి,మహిళా సంఘం నాయకురాళ్లు నారాయణమ్మ,దానమ్మ,ఆశమ్మ,పుష్ప, సాయమ్మ,నిజాంబి, కాశమ్మ, నాజియా,శివకుమార్, రామకృష్ణ, అరుణ్, వెంకటప్ప పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

ధన్వాడ,నవంబరు12 ప్రభాతవార్త: స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో చదువుతున్న నెట్‌బాల్ క్రీడాకారులు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఈనెల 7 నుండి 9 వరకు జరిగిన 3వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ ఫాస్ట్ 5 పోటీలలో బాలుర చాంపియన్స్‌గా నారాయణపేట జిల్లా జట్టు తరపున 8 మంది క్రీడాకారులు రెండవ స్థానం సాధించిన మహబూబ్‌నగర్ జిల్లా జట్టు తరపున ఐదు మంది క్రీడాకారులు, 8 నుండి 10 వరకు జరిగిన 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలుర విభాగంలో రెండవస్థానం నిలిచిందని జిల్లా జట్టు తరపున 8 మంది క్రీడాకారులు మొదటి బహుమతి సాధించిన మహబూబ్‌నగర్ జిల్లా జట్టు తరపునఐదు మందిక్రీడాకారులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చి ఈ విజయాలలో కీలక భూమిక ప్రదర్శించి చాంపియన్‌షిప్‌గా నిలిచారని కొండాపూర్ గిరిజన గురుకులం స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ ప్రిన్సిపాల్ రాజారాం, పిడి కోచ్ డా. రామ్మోహన్‌గౌడ్ తెలిపారు. ఈ విజయం పట్ల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్య నాయక్, పీఈటీ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

జాతరలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి

చిన్నచింతకుంట,నవంబరు 12 ప్రభాతవార్త: మండలంలోని అమ్మాపూర్ సమీపంలో గల శ్రీ కురుమూర్తి స్వామి జాతరలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై ఆర్. శేఖర్ వివరాలు ప్రకారం జాతరలో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో సుమారు 70 సం.ల వయసు గల గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడని జాతరలోని వ్యక్తులు తెలపడంతో వెళ్లి చూడడం జరిగిందన్నారు. గుర్తు తెలియని వృద్ధుడు జాతరలో యాచకుడిగా అనుమానిస్తున్నామన్నారు.వృద్ధుని మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రిలోని శవాలగదిలో భద్రపరిచినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా మృతుని సంబంధీకులు ఆనవాళ్లు గుర్తిస్తే సంబంధిత సీసీ కుంటపోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్సై శేఖర్ తెలిపారు.

ఉరి వేసుకుని వ్యక్తి మృతి

పెబ్బేరు నవంబరు 12 ప్రభాతవార్త: పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధిలోని చినిమిళ్ళ కిష్టారెడ్డిపేటలో పెద్దయ్య అనే వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో ఉరివేసుకొని చనిపోయినట్టు పెబ్బేర్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డ

రుణ ఖాతాలు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

■ రివిజనల్ మేనేజర్‌తో మంత్రి జూపల్లి

ఐబిసి రీజనల్ మేనేజర్‌తో చరవాణి ద్వారా మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

వీపనగండ్ల నవంబరు 12 ప్రభాతవార్త: ప్రభుత్వము రైతులకు రెండు లక్షల రుణమాఫీని 15 రోజులలో ఖాతాలు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని రీజనల్ మేనేజర్ తో ఎక్సైజ్ ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. మంగళవారం నాడు వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకును ఆయన సందర్శించారు. రైతులకు కావలసిన రుణమాఫీ ఖాతాలు బ్యాంకులో కావడం లేదని గోవర్ధనగిరి వీపనగండ్ల రైతులు ఆయన దృష్టికి తేవడంతో ఆయన మేనేజర్ రవీందర్‌ను కలిసి విషయాన్ని తెలుసుకున్నారు. గతంలో బ్యాంకుకు వచ్చినప్పుడు పెండింగ్లో ఉన్న రుణ ఖాతాలను పూర్తిగా రైతులకు ప్రభుత్వంనుంచి వచ్చే మాఫీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందని అది ఇంతవరకు అమల్లోకి రాలేదని రైతులు ఫిర్యాదు చేస్తున్నారని ఆయన మేనేజర్ దృష్టికి , డివిజనల్ మేనేజర్ దృష్టికి తీసుకువచ్చారు దీనితో వారు మాట్లాడుతూ 2791 ఖాతాలు పెండింగ్లో ఉండగా అందులో 500 పై చిలుకు ఖాతాలు ఆధార్ కార్డు రేషన్ కార్డు తదితర లోపం ఇష్టంగా ఉండడం వల్ల అవి రుణమాఫీకి నోచుకోలేదని వాటిని సరిచేసి తక్షణమే రుణమాఫీ వర్తించే విధంగా 15రోజుల్లో చర్యలు తీసుకుంటామని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.అంతేకాక ఇంకా 1100 ఖాతాలు రుణాలు మాఫీ కానీ రైతుల కూడా ఉన్నాయని ఆయన తెలిపారు మిగతా మొత్తం కూడా బ్యాంకులో రైతుల రుణ ఖాతాలు 4 వేలకు పైగా ఉన్నాయని అందులో ఖాతాలకు సంబంధించి రుణమాఫీ రావడం జరిగింది అని మిగతావి కూడా పూర్తి చేస్తామని కొన్ని రుణాలు మొండిబకాయల కింద ప్రభుత్వం ఇచ్చిన డేట్ కన్నా ముందుగా ఉన్నాయని బ్యాంక్ మేనేజర్ రవీందర్ మంత్రి దృష్టికి తెచ్చారు దానికి మంత్రి మాట్లాడుతూ బ్యాంకులో దీర్ఘకాలికంగా ఉన్న రుణాలను మొత్తం కూడా ప్రభుత్వ వ్యవసాయ కమిషనర్ కు అందజేయాలని వాటిని సాధ్యమైనంత వరకు పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రెండు లక్షల రుణమాఫీ ఏదైతే ఉందో వాటిని ఆలస్యం లేకుండా పూర్తిచేయాలని మేనేజర్ కు సూచించారు .అంతేకాక కొత్తగా రుణాలు కూడా మళ్లీ రెన్యువల్ చేయడం రాదని రైతులు ఆయన దృష్టికి మంత్రి తీసుకువచ్చారు దాన్ని కూడా రెటిపై చేసేటందుకోసం కృషి చేస్తామని మేనేజర్ తెలిపారు.రైతులు రవీందర్ రెడ్డి,బీరయ్య,బాల పేరు ,నీళ్ల స్వామి ,ఎస్ వెంకటస్వామి, అలియాస్ వైఎస్ పెంటయ్య ,బి వెంకటస్వామి తోపాటు రైతుబంధు మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

గిరిజనులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

■ జిల్లా మాజీ బంజారా సేవా సంఘం అధ్యక్షులు జాత్రు నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న జాత్రు నాయక్

వనపర్తి టౌన్ నవంబరు12 ప్రభాతవార్త: కొడంగల్ నియోజకవర్గంలో వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న గిరిజనుల భూములను రేవంత్‌రెడ్డి తన అల్లుడూ ఔషధ పరిశ్రమ కోసం దౌర్జన్యంగా సేకరిస్తూ గిరిజనులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలనీ జాత్రు నాయక్ తీవ్రంగా ఖండించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నివాసంలో మంగళవారం మాజీ జిల్లా బంజారా సేవా సంఘంఅధ్యక్షులు జాత్రు నాయక్ ఆధ్వర్యంలో ఒక ప్రకటనలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం నిరూపేదలైన గిరిజనులను టార్గెట్ చేసుకొని భూములను లాక్కొని రోడ్డు పాలు చేయడం దారుణమని అన్నారు. గత 10నెలల నుండి కాంగ్రెస్ నాయకులు నిత్యం తాండాల మీద పడి భూములు ఇవ్వకపోతే తీవ్రపరిణామలు ఎదుర్కొంటారని భయభ్రాంతులకు గురిచేయడం వల్లగిరిజనులు తమ నిరసనను వివిధ రూపాలలో చెప్పిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే నిన్న దురదృష్ట సంఘటన జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పెద్దలపై ఉన్న కోపాన్ని అధికారులపై చూపడం సరియిన పద్ధతి కాకపోయినా తమ నోటికాడి బువ్వ చేజారిపోవడం వల్ల తీవ్ర స్థాయిలో గిరిజనులు నిరసన వ్యక్తం చేశారని చెప్పారు. ప్రభుత్వ నిరంకుశ పాలన వల్ల అధికారులు బలి అవుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి గిరిజనుల భూములు సేకరించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం నిర్మించి మా గిరిజనులను కాపాడుకుంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని జాత్రు నాయక్ హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్ నాయక్, మాజీ సర్పంచ్ గౌడ నాయక్, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే

ఇంటింటి సమగ్ర సర్వే వివరాలను తెలుసుకుంటున్న ఎన్యుమరేటర్

ఇటిక్యాల,నవంబరు 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని బుడ్డారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం నాలుగో రోజు సమగ్ర ఇంటింటి కులగణన సర్వే ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి ఇంటి యజమానుల వివరాలను సేకరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొందుపరిచిన ప్రొఫార్మా ప్రకారం యజమానుల వివరాలను అడిగి తెలుసుకుని కోడ్‌ల వారిగా నమోదు చేస్తున్నారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, ఉపాధ్యాయుడు శ్రీకాంత్ గ్రామంలో ఇండ్ల సంఖ్య ప్రకారం సర్వే ప్రక్రియ ముందు స్టిక్కర్లను వేసి ఇండ్ల యజమానులను గుర్తించారు. ఈనెల 18వ తేదీ నాటికి ఇంటింటి సమగ్ర కులగణన సర్వే ముగించాల్సి ఉందని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే గ్రామ ఎన్యుమరేటర్లు రోజువారిగా ఇండ్ల ప్రకారం పకడ్బందీగా తప్పులు లేకుండా ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారు. అయితే గ్రామాలలో వ్యవసాయ పనుల సీజన్ కావడంతో 10గంటలు దాటిన తర్వాత వ్యవసాయ పొలాలకు వెళ్తుండడంతో సమగ్ర సర్వేకు కొంత ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అయితే గ్రామంలో మొదటి,రెండో రోజు సర్వేకు కురువ కుల స్తులు ఎన్యుమరేటర్లకు వివరాలు చెప్పేందుకు నిరాకరించారు.తమకు సమగ్ర సర్వే ప్రొఫార్మా ప్రకారం కాలంలో మాదాసి కురువ నమోదు చేయాలని పట్టుబట్టారు. ఈ విషయాన్ని సంబంధించి మండలస్థాయి అధికారులకు కూడా వివరించారు.మండలస్థాయి అధికారులు కూడా వివరించారు.మండల స్థాయి అధికారులు సర్వేలోని ప్రొఫార్మాలో మాదాసి కురువ నమోదు చేయాలని ప్రభుత్వం తమకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని వివరించారు. కాగా సోమ, మంగళవారం కొంతమంది కురువ కులస్తులు గ్రామంలోని ఎన్యుమరేటర్లకు తమ వివరాలు నమోదు చేస్తున్నట్లు అధికారులు ప్రభాతవార్తకు తెలిపారు. సర్వే పూర్తయ్యేలోగా సంఘం నాయకుల ఆదేశాల మేరకు సమగ్ర సర్వేలో నమోదు చేసుకుంటామని గ్రామానికి చెందిన కృష్ణయ్య తెలిపారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

వనపర్తి టౌన్ నవంబరు 12 ప్రభాతవార్త: చట్టాలను అతిక్రమిస్తే సమాజంలో పలు అనర్థాలు చోటు చేసుకుంటాయని మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతైనా ఉందనీ జిల్లాన్యాయ సేవ అధికార సంస్థ వి రజనీ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వనపర్తి జిల్లాలో ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సధస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు, మహిళలకు, వరద బాధితులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని తెలిపారు. అదేవిధంగా త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం కోసం నల్సా టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేసి పొందవచ్చునని అన్నారు. అదే విధంగా ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టి న్యాయ సహాయం పొందవచ్చునని తెలిపారు. మహిళా చట్టాలలో ముఖ్యమైనవి గృహహింస చట్టం మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా హింసించడం అవిశృతిమించినప్పుడు కోర్టును ఆశ్రయించవచ్చునని పేర్కొన్నారు. అదనపు వరకట్నం నిషేధ చట్టం గురించి వివరించారు. మైనర్ పిల్లలు వాహనాలను నడపరాదని, మైనర్లకు బాల్యవివాహాలు, పిల్లల చేత పనులు చేయించరాదని వివరించారు. చట్టాలను అతిక్రమిస్తే సమాజంలో పలు అనర్థాలు చోటుచేసుకుంటాయని మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సన్మార్గంలో పయనించాలని వివరించారు.లోక్ హదాలత్‌లో ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సచ లీగల్ కౌన్సిల్ డేగలకృష్ణయ్య మాట్లాడుతూ.. మహిళల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని, పిల్లలను పనిలోకి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గాయత్రి విద్యా హక్కులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న రజని

ఎన్యుమరేటర్లను సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న తీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి నవంబరు 12 ప్రభాతవార్త: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లను సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాల్ పేట మండల పరిధిలోని తాడిపర్తి, చెన్నూర్ గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్, ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సమగ్ర సర్వేలో భాగంగా ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందిగా చేపట్టాలన్నారు. ఏ ఒక్క ఇంటిని వదలకుండా, ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఎన్ని ఇళ్ళు సర్వే పూర్తి చేశారు అనే వివరాలు ప్రతి రోజు సాయంత్రం లోపు స్ప్రెడ్ షీట్‌లో నమోదు చేయాలని సూచించారు. సర్వే చేసేటప్పుడు వివరాల నమోదులో అనుమానాలు ఉంటే సాఫ్టేర్ సాయం తీసుకోవాలని సూచించారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన గోపాల్ పేట మండల పరిధిలోని చెన్నూరులో, వనపర్తి మండల పరిధిలోని చీమన గుంటపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం క్లీనింగ్ విషయంలో రైతులకు అవగాహనా కల్పించాలన్నారు. ఒక కేంద్రంలో ఒకే రకమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, దొడ్డు, సన్నాలు ఒకే దగ్గర కొనుగోలు చేయడానికి అనుమతించేది లేదని చెప్పారు. రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వారికి వేగంగా నగదు చెల్లింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు,తాలు లేకుండా చూసుకోవాలనిసూచించారు. ఎఫ్.ఏ.క్యూ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. పీపీసీ ఇంచార్జిలు సన్న రకం ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత,వెనువెంటనే లోడింగ్‌జరిగి అన్లోడ్ చేసుకుంటేనే రైతులకు నగదు పడుతుందని, కాబట్టి డేటా నమోదు వేగంగా జరగాలన్నారు. అనంతరం, చిట్యాల శివారులో ఉన్న గోదాం లను సందర్శించిన కలెక్టర్ ధాన్యం నిలువ చేయడానికి ఎంత మేర ఖాళీ స్థలం ఉందని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి, గోపాల్ పేట తహసీల్దార్ తిలక్ రెడ్డి, గోపాల్ పేట ఎంపీడీవో, పీపీసీ నిర్వాహకులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదు : వనపర్తి జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి నవంబరు 12 ప్రభాతవార్త: గ్రూప్ 3 పరీక్ష రాసేందుకు నిర్ణీత సమయానికి నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతి ఉండదని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. నవంబర్ 17, 18 ఆదివారం, సోమవారం నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా నిర్వహించాలని ఆయన అధికారులకు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ వివరిస్తూ.. గ్రూప్ 3 పరీక్షలు ఉదయం 10 నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 నుండి 5.30 వరకు నిర్వహిస్తారన్నారు. పరీక్ష రాసేందుకు అభ్యర్థులు నిర్ణీత సమయం అంటే ఉదయం 8.30 మధ్యాహ్నం అయితే 2.30 కి నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతి ఉండదని తెలియజేశార. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక కార్డు ఒరిజినల్ గుర్తింపు కార్డు మాత్రమే తీసుకొని రావాలని కలర్ జీరాక్స్ కాపీ తెచ్చిన చెల్లదని తెలియజేశారు. బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు తప్ప మరేవిధమైన వస్తువులు పరీక్ష కేంద్రంలోకి తీసుకురావడానికి అనుమతి లేదు. సెల్ ఫోన్ లు,ఎలక్ట్రానిక్ పరికరాలు,పేజర్స్,టాబ్లెట్స్,పెన్ డ్రైవ్, బ్లూ టూత్, గడియారం, గణిత టేబుల్, లాగ్ పట్టికలు, పర్స్, పరీక్ష ప్యాడ్,నోట్‌బుక్స్ లేదావిడి పేపర్లు,ఆభరణాలు(మంగళ సూత్రం, గాజులు తప్ప) హ్యాండ్ బ్యాగులు, పౌచ్ లు తీసుకొని రావద్దని తెలిపారు. ఒకవేళ డౌన్ లోడ్ చేసుకున్న హాల్ టికెట్ బ్లర్‌గా ఉన్నా,ఫోటో సరిగ్గా కనిపించకపోయినా (3) పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో వెబ్సైట్‌లో పెట్టిన ప్రోఫార్మలో అండర్ టేకింగ్ లెటర్‌పైగెజిటెడ్ అధికారిసంతకం తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. పరీక్షలు నిర్వహించే సమయాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు.

పరీక్షలకు సంబంధించిన ఏదైనాసమస్యలు వస్తె అభ్యర్థులు లేదా ఎవరైనా కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08545233525 నెంబరును ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలియజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రౌండిగ్ చేసేందుకు కృషి చేయాలి : వనపర్తి జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి నవంబరు 12 ప్రభాతవార్త: మహిళలను ఆర్థికంగా,సామాజికంగా బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారాఅందిస్తున్న వివిధ రకాల పథకాలను గ్రౌండిగ్ చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఏ.పి.యం,డి.పి.యంలను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఐడిఒసి సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళా సాధికారత కొరకు వివిధ పథకాల అమలు వాటి నివేదికలను పరిశీలించారు. జిల్లాలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందు కు బ్యాంక్ లింకేజి రుణాలు, సూక్ష్మ సంస్థలు, పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటు వంటి పథకాలు ఆశించిన స్థాయిలో గ్రౌండింగ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతి మండలంలో ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో కనీసం మూడు మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేసి ఆసక్తి ఉన్న మహిళలను గుర్తించి ప్రోత్సహించాలని, క్యాంటీన్ ఏర్పాటుకు అవసరమైన సహాయం చేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. స్వయంగా నిర్మాణం చేసుకుంటాం అంటే స్థలం కేటాయించడానికి కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏ.పి.యంలు, డి.పియంలు మహిళలను ప్రోత్సహించి యూనిట్లు నెలకొల్పేందుకు అవగాహన కల్పించాలన్నారు. లక్ష్యాలు సాధించేందుకు ఏమైనా సమస్యలు వస్తె లీడ్ బ్యాంక్ మేనేజర్ ను లేదా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. అయినప్పటికీ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిర్దేశించినలక్ష్యాలు మాత్రం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి పి.ఉమాదేవి, లీడ్ బ్యాంక్ సహా మేనేజర్‌సాయి, ఏపీఎంలు, డిపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల నవంబరు 12 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ప్రతి నివాస ప్రాంతంలోని ప్రతి ఇంటిలో సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మండలాల వారిగా ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లలో సర్వే పూర్తయిందని అడిగి తెలుసు కున్నారు. ఏమైనా సమస్యలుంటే తహసీల్దార్‌లు,మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాల న్నారు. ఎనిమరేటర్లు, సూపర్వైజర్లు పూర్తి బాధ్యతతో తప్పులు దొరల కుండా ప్రతిరోజు లక్ష్యం మేరకు సర్వే నిర్వహించాలన్నారు. రోజువారీగా నిర్వహించిన సర్వే వివరాలను సాయంత్రం ఐదు గంటల తర్వాత అప్డేట్ చేయాలని సూచించారు. గ్రామాలలో ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా సర్వే నిర్వహించేందుకు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధుల ఇళ్లకు తప్పనిసరిగా వెళ్లి సర్వే నిర్వహించాలని అన్నారు. సర్వే నిర్వహణ అనంతరం సేకరించిన డేటాను అప్డేట్ చేసేందుకు కంప్యూటర్ ఆపరేటర్లను సమకూర్చుకోవాలని సూచించారు.ఇప్పటివరకు జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా సర్వే నిర్వహించడం జరుగుతుందని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ, నర్సింగరావు,భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్‌లు,ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు

నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీరావుల గిరిధర్

నేర సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

వనపర్తి ప్రతినిధి నవంబరు 12 ప్రభాతవార్త : శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీరావుల గిరిధర్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని సిఐలు, ఎస్ఐతో నేరసమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలను నియంత్రించేందుకు సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్షపడి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులుపూర్తి చేయాలని,పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ఎస్ఐ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు చేదించాలన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అనితెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్‌డ్రైవ్ టెస్ట్‌లు, వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారిపై కేస్‌లు నమోదు చేయాలని అన్నారు. ప్రాసిక్యూషన్‌లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదాతప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలని లేనిపక్షంలో వారిని బైండోవర్ చేయాలని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పి డి ఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు వి పి ఓ వ్యవస్థ కల్గి ఉండాలి అని అన్నారు. ప్రజల నుండి వచ్చే సమస్యలను తెలుసుకుని ఏరకంగా పరిష్కరించాలనే విషయంలో గ్రామ పోలీస్ అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని,న్యాయం వైపు పనిచేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీసుశాఖ పట్ల మరింత నమ్మకం,గౌరవం పెంపొందించేలా పని చేయాల న్నారు.ఈ నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు, సైబర్‌క్రైమ్ డిఎస్పి రత్నం, వనపర్తి సీఐకృష్ణ,కొత్తకోట సిఐరాంబాబు,ఆత్మకూర్ సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవిపాల్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిషన్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్, డిసిఆర్బి ఎస్సై రవి ప్రకాష్,జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆహార హక్కుకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి భాగం..

అంతరాయం రాకుండా చర్యలు తీసుకోవాలని శిశు సంక్షేమ శాఖ అధికారులనుఆదేశించారు.సమీక్షాలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం 2013ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తిచర్యలు తీసుకుంటుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మెనూ ప్రకారం హాస్టళ్లలో పౌష్టిక ఆహారం అంద